## పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

వెంకటగిరిలో పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్రరూరల్(కౌకుంట్ల), ఫిబ్రవరి 24 : తెలంగాణలోని పల్లెలను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కౌకుంట్ల మండల పుట్టపల్లి, రాజోలి, వెంకటగిరి, వెంకంపల్లి, పేరూర్, రేకులంపల్లి, ఇప్రంపల్లి, ముచ్చింతల, అప్పంపల్లి, దాసర్‌పల్లి, తిర్మలాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే నిధుల ద్వారా నూతనంగా సీసీరోడ్ల నిర్మాణానికి భూమి పూజలు చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెలు బాగుంటేనే దేశం బాగుంటుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నచింతకుంట మండలం ఫర్దీపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు శుక్రవారం విద్యుత్‌షాక్‌తో మృతి చెందారు. శనివారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పార్థివ దేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

## బాలికను పరామర్శించిన ఎమ్మెల్యే

బాలికను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్, ఫిబ్రవరి 24: మండలంలోని పులిమామిడికి చెందిన అంజప్ప కుమార్తె అనూష(7) జ్వరం, కామెర్లతో హైదరాబాద్‌లోని నీలోఫర్ దవాఖానలో చికిత్స పొందుతున్నది. విషయం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శనివారం దవాఖానకు వెళ్లి బాలికను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ సూరయ్యగౌడ్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

కాలిపోయిన గడ్డివామును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 24: మండలంలోని కిష్టారంలో ప్రమాదవశాత్తు గడ్డివాము కాలిబూడిదైన ఘటన శనివారం చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన రైతు బండ యాదయ్య గడ్డివాముకు శనివారం ఉదయం అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. చుట్టుపక్కల వారు గుర్తించి వెంటనే మంటలను ఆర్పేందుకు యత్నించారు. అగ్నిమాపక శాఖాధికారులకు సమాచారం అందించడంతో, సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు ఆర్పారు. అప్పటికే గడ్డివాము తగులబడి బూడిదైంది. రూ.60వేలు నష్టం జరిగిందని రైతు యాదయ్య తెలిపారు. విషయం తెలియడంతో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత రైతుకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు.

**PUBLIC NOTICE**

This is to inform that my client J. Shanker S/o J. Chandrappa lost his original title documents while traveling from Makthal to Mahabubnagar on his bike at outskirts of Makthal he lost original Doc.No. 174/2004 and Doc. No. 1007/2010. Pertains to plot No.70/X Ext. 200 Sq. yards in Sy.No.40 of Baswe shwara colony, Makthal on 15-05-2023. He searched for the same and made police complaint to SI of Police Makthal on that he issued missing certificate No. 152015052313352815 97. The P.S. Makthal issued certificate and informed that they tried to trace the document but could not traced out. If any person found the same please hand it over to me.

**LAKSHMIKANTHA RAO**
Advocate
1-4-143, Newtown, Mahabubnagar
Cell:9963496602

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Allipur Village కి చెందిన Sankula Venkata Shiva S/o Santhula Srinu, aged 25 years, Occ: Business, R/o Allipur Village, Mahabubnagar Mandal & Dist., **Applicant / Borrower** , Smt. Santhula Laxmi W/o Santhula Srinu, aged 43 years, Occ: House hold, R/o Allipur Village, Mahabubnagar Mandal & Dist., **Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ -II గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతర రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ -II వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
Residential House open plot No.13, extent 150 Sq.yards, in Sy.No. 147/2A/A2, 147/2AA/A1 & 147/2AA/Vu situated within the limits Allipur Village, Mahabubnagar Mandal & Dist., **Bounded by:** **East:** Plot No.20, **West:** 30 ft Road, **North:** Plot No.12, **South:** Plot No.14.

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

**GEETHA SHRI HIGH SCHOOL**
Kalwakurthy Road, Beside Cotton Market, Badepally Station, Jadcherla, Telangana.
Affiliated to cbse, Delhi (Affiliation No.3630284)

**WANTED TEACHERS**

To teach IIT/NEET for the Classes from V to VIII
**Qualifications :** B.Tech, M.Sc (Maths)
M.Sc (Phy), M.Sc (Botany)
Interested Condidates send your resumes

**Whatsapp : 9490410009, 9985346485**
**Email : geethashrihighschool@gmail.com**
**We require additional qualified teachers for all subjects**

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**CHANGE OF NAME**

★ I, **MOHAMMED SADIQ** S/o **MOHAMMED BABAR,** R/o H.No: 5-4-85/F/19/1-A,Tayyab Nagar, Ramaiah Bowli, Mahabubnagar Town and Dist. T.S., hereby state my Son name changed from **SHAIK MOHAMMED ABDUL REHMAN** (old name) to **SHAIK MOHAMMED ALI** (new name)
NT-MBNR

**మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును**

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

**ప్లాట్లు కొనబడును**

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

**WANTED**

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

**WANTED**

స్థానిక మహబూబ్‌నగర్‌లో షోరూమ్‌లు, ప్రైవేట్ కార్యాలయాలు, దుకాణాలు, ప్రైవేట్ ఆసుపత్రులు, హోటళ్లు, ప్రైవేట్ పాఠశాలలు మరియు మొదలైన వాటియందు పని చేయుటకు సేల్స్ మ్యాన్, ఆఫీస్ బాయీలు, క్యాషియర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, డ్రైవర్లు, నర్సులు మరియు అన్ని రకాల ఉద్యోగస్తులు కావలెను. **సెక్యూర్ అసోసియేట్స్ మ్యాన్‌పవర్ సర్వీసెస్** ద్వారా, న్యూ టౌన్ మహబూబ్‌నగర్.
**సంప్రదించండి. మొబైల్ నెంబర్స్ : 8142193223, 9573960205.**

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# కౌంటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

- **మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్**

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 24 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కౌంటింగ్ ఏర్పాట్లు పక్కాగా చేయాలని కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. శనివారం పీయూలోని ఎగ్జామినేషన్ బ్రాంచ్ ఏర్పాట్ల కోసం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎగ్జామినేషన్ బ్రాంచ్‌లో మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్రకు సంబంధించి యూనివర్సిటీ ఫార్మాసూటికల్ సైన్సెస్ భవనంలో షాద్‌నగర్, లైబ్రరీ భవనంలో కొడంగల్, ఇండోర్ గేమ్స్ కాంప్లెక్స్‌లో నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల కౌంటింగ్ నిమిత్తం పలు భవనాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఇందులోనే స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ హాల్ ఏర్పాట్లపై అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు. అవసరమైన సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్, డీఎస్పీ (డీసీఆర్‌బీ) రమణారెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.

మహబూబ్‌నగర్ : పీయూలో భవనాలను పరిశీలిస్తున్న కలెక్టర్

నారాయణపేట టౌన్ : పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్

### పారదర్శకంగా ఓటరు జాబితా

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 24: జిల్లాలోని నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాలకు చెందిన ఓటరు జాబితాను పారదర్శకంగా సిద్ధం చేసినట్లు కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఓటరు జాబితాలో డబుల్ ఓటర్లను తొలగించడం జరిగిందని, అలాగే పేరు చిరునామా, పుట్టిన తేదీ వివరాలు సరి చేసినట్లు తెలిపారు. ఒకే ఓటరు రెండు పోలింగ్ కేంద్రాల్లో ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. పేట నియోజకవర్గంలో 977, మక్తల్ నియోజకవర్గంలో 950 డబుల్ ఓటర్లను తొలగించామన్నారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఈవీఎంలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ పాల్గొన్నారు.

### పనులను వేగవంతం చేయాలి..

మండల పరిధిలోని అప్పక్‌పల్లి శివారులో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా దవాఖానలో ఏర్పాటు చేయనున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులను శనివారం కలెక్టర్ శ్రీహర్ష పరిశీలించారు. పనులు ఎంత వరకు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## రేపటి నుంచి రాష్ట్రస్థాయి పోటీలు

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 24: జడ్చర్లలోని మినీస్టేడియం మైదానంలో ఈనెల 26 నుంచి 29వ తేదీ వరకు ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రమేశ్‌బాబు తెలిపారు. అండర్-14 బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని, వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొననున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శనివారం జడ్చర్లలోని మినీస్టేడియం మైదానంలో క్రికెట్ పిచ్ చదును, తదితర పనులను చేపట్టారు.

## సమస్యలపై దృష్టి సారించాలి

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 24 : మోటర్‌లైన్‌లో సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. శనివారం వైస్‌చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, మున్సిపల్ అధికారులతో కలిసి మోటర్‌లైన్‌లో పర్యటనలను పరిశీలించారు. డ్రైనేజీ నిర్మాణం, దెబ్బతిన్న సీసీరోడ్ల మరమ్మతులు, పారిశుధ్య పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## జాతర వేలం పూర్తి

భూత్పూర్, ఫిబ్రవరి 24 : మండల కేంద్రంలోని శ్రీమునిరంగస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఆలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ సమక్షంలో వేలం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టెంకాయల వేలాన్ని రూ.65వేలు కేశవులు, లడ్డూ, ప్రసాదాలు రూ.31వేలు పర్వతాలు, తైబజార్ రూ.40వేలు నాగరాజు దక్కించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 24: జడ్చర్ల సమీపంలోని శ్రీనివాస్ రెడ్డి పెట్రోల్ పంపు ఎదురుగా 44వ జాతీయ రహదారిపై గుర్తు తెలియని లారీ ఢీకొని శేఖర్(40) మృతి చెందాడు. వనపర్తి జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన శేఖర్ కొంత కాలంగా జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్ లోని ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. జడ్చర్లలోని పోలీస్ స్టేషన్ సమీపంలో అద్దె ఇంట్లో నివాసముంటున్న శేఖర్ రోజువారీగా డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొన్నది. దీంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు విచారణ చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జడ్చర్ల మార్చురీకి తరలించారు.

## ముందస్తు చర్యలు తీసుకోవాలి

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 24: జిల్లాలో వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ చెప్పారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో తాగునీరు వేసవి ప్రణాళికపై డీపీవో, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏఈలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లాలోని మండలాలు, గ్రామాల వారిగా తాగునీటి సమస్యను గుర్తించి సమస్యలను పరిష్కరించాలన్నారు.

## 'విమర్శించే స్థాయి లేదు'

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 24: బీజేపీ నాయకురాలు డీకే అరుణకు రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని పీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి డీకే అరుణకు లేదన్నారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

## ప్రాణం ఖరీదు @ రూ.4లక్షలు

### - వైద్యుల నిర్లక్ష్యంతో యువకుడి మృతి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఫిబ్రవరి 24 : వైద్యుల నిర్లక్ష్యంతో యువకుడు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ దవాఖానలో చోటు చేసుకున్నది. బాధితుల కథనం మేరకు జడ్చర్ల మండలం ముచ్చతండాకు చెందిన కిషన్‌నాయక్‌కు గురువారం గుండెపోటు రావడంతో మహబూబ్‌నగర్‌లోని ఎస్వీఎస్ దవాఖానకు తీసుకొచ్చారు. వైద్యులు పరీక్షించి గుండెకు స్టంట్ వేశారు. కాగా, శనివారం మరోసారి కిషన్‌నాయక్‌కు గుండెపోటు రావడంతో వైద్యులు పరీక్షించి హైదరాబాద్ నుంచి ప్రత్యేక డాక్టర్ గంటన్నరలో వస్తారని, ఆ లోగా తామే వైద్యం చేస్తామని చెప్పారు. ఈ క్రమంలోనే మధ్యాహ్నం 2 గంటల సమయంలో కిషన్‌నాయక్ మృతి చెందాడు. దీంతో వైద్యుల నిర్లక్ష్యంతో మరణించాడని మృతుడి సోదరుడు లక్ష్మానాయక్, బంధువులు దవాఖాన ఎదుట నిరసన తెలిపారు. ఈ మేరకు దవాఖాన యాజమాన్యం రూ.4 లక్షలు చెల్లిస్తామని ఒప్పందం చేసినట్లు లక్ష్మానాయక్ తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఫిబ్రవరి 24 : చిన్నచింతకుంట మండలం ఫర్దీపూర్‌కి చెందిన ఇద్దరు రైతులు శుక్రవారం ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందగా, శనివారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామానికి చేరుకొని రైతుల పార్థివదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం విద్యుత్ అధికారులతో మాట్లాడి, విద్యుత్ ప్రమాదంలో మరణించిన రైతుల కుటుంబాలను ఆదుకుని నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నెల్లికొండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బ్రహ్మయ్య ఇటీవల మృతి చెందిగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న మైసకాంత్‌రెడ్డి, మంగలి రాము ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కోట రాము పాల్గొన్నారు.

## రైతులకు క్షమాపణ చెప్పాలి

- **బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి**

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 24: కోయిల్‌సాగర్ కింద రైతులు పండించే పంటకు 15 రోజులకోసారి నీళ్లు వదులుతున్నారని, ఇందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. బీజేపీ చేపట్టిన విజయ సంకల్ప యాత్ర విజయవంతమైతే చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి విహారయాత్ర అంటూ విమర్శించడం సరికాదన్నారు. రాజకీయ విమర్శలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడి, కృష్ణవర్ధన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ యాదయ్య, క్రిష్ణనాయక్, బుచ్చిరెడ్డి, అంజయ్య, నారాయణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో ఉజ్వల భవిష్యత్

- **పీయూలో రసాయన శాస్త్రం, సాంకేతికతపై జాతీయ సదస్సు**

పాలమూరు, ఫిబ్రవరి 24: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్రం, సాంకేతికతలో అభివృద్ధి చెందుతున్న పోకడలపై శనివారం కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పీయూ రసాయన శాస్త్ర ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ ఎన్.జైపాల్‌రెడ్డి, ముఖ్య వక్తగా పీజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకిరణ్, వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు సావనీర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లైఫ్ సైన్స్‌లోని వృక్షశాస్త్రం, జంతుశాస్త్రంతో పాటు కెమిస్ట్రీని వదిలి కంప్యూటర్ సైన్స్, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ వంటి వాటిపై మక్కువ చూపిస్తున్నారన్నారు. సమస్త మూలకాల నిర్మాణం మానవ పరిణామంలో పాల్గొనే మూలకాల ప్రాధాన్యతను

చంద్రకిరణ్‌ను సన్మానిస్తున్న కళాశాల బృందం, శాస్త్రవేత్తలు

అందించేది రసాయన శాస్త్రం అని,మనిషి ఉన్నంతకాలం కెమిస్ట్రీ అవసరమని తెలిపారు. అదేవిధంగా కరోనా సమయంలో ఫార్మా ఇండస్ట్రీస్ వారే పనిచేశారని, మన దేశంలో హైదరాబాద్‌లోని యాంటివైరల్ కరోనా వ్యాధి నిర్మూలన ప్రపంచ దేశాలకు అందించిన ఘనత మన హైదరాబాద్‌దే అని గర్వంగా చెప్పుకోవచ్చన్నారు. అనంతరం ముఖ్య వక్త చంద్రకిణ్ మాట్లాడుతూ హరిత రసాయన శాస్త్రం యొక్క సూత్రాలు, పరమాణువు ఆర్థిక వ్యవస్థ, ప్రస్తుతం రసాయన శాస్త్రంలో జరుగుతున్న పరిశోధనల గురించి వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో నాగేంద్రస్వామి, లక్ష్మణ్‌గౌడ్, దశరథ్, స్వామి, మహమ్మద్ రషీద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 'అపెక్స్'లో ఘనంగా స్వయంపాలన

ఉపాధ్యాయులైన విద్యార్థులు

పాలమూరు, ఫిబ్రవరి 24: జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఉన్న అపెక్స్ పాఠశాలలో శనివారం స్వయంపరిపాలన దినత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉన్నతాధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈవోగా హర్షవర్ధన్, కరస్పాండెంట్‌గా సహస్ర, ప్రిన్సిపాల్‌గా మానేశ్ వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కరస్పాండెంట్ శివజ్యోతి, ప్రిన్సిపాల్ శేఖరయ్య, పర్వేజ్‌అన్సారీ, భీమలింగేశ్వర్‌రావు బహుమతులు అందజేసి, అభినందించారు.

## అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా చేయాలి

జడ్చర్ల, ఫిబ్రవరి 24: జిల్లాలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్‌శాఖ ఎస్ఈ రమేశ్ చెప్పారు. శనివారం సాయంత్రం జడ్చర్లలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో జడ్చర్ల డివిజన్ పరిధిలోని డీఈ, ఏడీఈ, ఏఈలు, విద్యుత్‌శాఖ సిబ్బందితో విద్యుత్ సరఫరా, గృహజ్యోతి తదితర విషయాలపై సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి, విద్యుత్ యాజమాన్యాల సూచనల మేరకు వ్యవసాయానికి, గృహ, పారిశ్రామిక విద్యుత్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి చిన్న అంతరాయానికి ఎల్‌సీ (లైన్ క్లియరెన్స్) తీసుకోకుండా సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యాసంగి సీజన్ పూర్తయ్యే వరకు పంటలకు నిరంతర విద్యుత్‌ను సరఫరా చేయాలని, ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ సరఫరాను నిలిపివేయరాదని ఆదేశించారు. గృహజ్యోతికి లబ్ధిదారుల వివరాలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీఈ కృష్ణమూర్తి, ఏడీఈ శ్రీనివాస్, ఏఈ నరేందర్‌గౌడ్, కిరణ్‌కుమార్, జ్ఞానసుందర్, మధుశాల, వెంకటయ్య, అరుణ్‌నాయక్ ఉన్నారు.

## ఘనంగా పెద్దతేరు

జడ్చర్ల, ఫిబ్రవరి 24: జడ్చర్ల వేంకటేశ్వస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం స్వామివారికి అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దతేరు సందర్భంగా తేరు దగ్గర వేదపండితులు సుదీంద్రాచార్యుల ఆధ్వర్యంలో పూజారులు హోమం నిర్వహించారు. అనంతరం తేరులాగుడును ప్రారంభించారు. పెద్దతేరును లాగేందుకు జడ్చర్ల చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై చంద్రమోహన్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. తేరు సందర్భంగా భక్తులు చేసిన గోవింద నామస్మరణతో జడ్చర్ల మార్మోగింది.

### వైభవంగా స్వామివారి కల్యాణం

మరికల్, ఫిబ్రవరి 24: మండల పరిధిలోని ఏక్లాస్ పూర్ స్టేజీ వద్ద వెలిసిన లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని దత్తాత్రేయ ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు శ్రీనివాసులు, భాగ్యలక్ష్మి, కృష్ణచైతన్య, ఎల్లప్ప, చంద్రప్ప, టంకరశ్రీనివాసులు, మహిళలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్బీ డీఎస్పీగా నాగభూషణం

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఫిబ్రవరి 24: జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా పరికె నాగభూషణం శనివారం బాధ్యతలు చేపట్టారు. ఎస్పీ హర్షవర్ధన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## అనుమానితుడిని పోలీసులకు అప్పగింత

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఫిబ్రవరి 24 : చిన్న చింతకుంట మండలం లాల్‌కోటలో శనివారం కొత్తగా ఓ వ్యక్తి తిరుగుతుండగా గ్రామస్తులు ఆ వ్యక్తిని పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. చింతకుంట ఎస్సై శేఖర్ ఆ వ్యక్తికి సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. అతడు నల్లగొండ జిల్లా దేవరకొండ మండలానికి చెందిన వంకుడోత్ సీనునాయక్ అని పేర్కొన్నారు. అతని కుటుంబ సభ్యులతో మాట్లాడగా అతనికి మతిస్థిమితం సరిగా లేదని, ఇలా ఎన్నోసార్లు ఇంటినుంచి వెళ్తుంటాడని కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్సై తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనపడితే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు.

## తాగునీటి సమస్యల్లేకుండా చూడాలి

మూసాపేట, ఫిబ్రవరి 24 : అడ్డాకుల మండలంలోని ఆయా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎంపీడీవో శ్రీనివాసు లు కోరారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించా రు. గ్రామాల్లో తాగునీటి కోసం పైప్‌లైన్ పనులను, పాత బోర్లను రిపేర్ చేయించాలని కోరారు.

## లాస్యనందితకు నివాళి

నారాయణపేట, ఫిబ్రవరి 24 :